# దేవుడు ఏ విధంగా బోధించమన్నాడో ఆ విధంగా పిల్లలకు బోధించాలి


పిల్లలకు బోధించేవారు Tlb చదివి అధ్యయనం చేయాలి

**ప్రార్థన :** "ప్రియమైన ప్రభువా, నిన్ను ప్రేమించి నీకు లోబడడానికి పిల్లలకు సహాయంచేయి. తమ కుటుంబంతోనూ స్నేహితులతోనూ సరియైన విధంగా మెలగడానికి సహాయంచేయి."


**1. పిల్లలకు బోధించే వారిని దేవుని వాక్యంతో సిద్ధపర్చండి.**

పిల్లలకు ఎవరు బోధించాలి : పిల్లలు క్రీస్తును వెంబడించేలా ముఖ్యంగా వారి తల్లిదండ్రులు వారిని నడిపించి, బోధించి ప్రేమతో క్రమశిక్షణతో ఉంచాలి.

- క్రైస్తవ కుటుంబాలలో, యోబు గృహంలోవలె ప్రార్థించడానికి పిల్లలతో దేవుని వాక్యం గూర్చి మాట్లాడడానికి అనుదిన ధ్యాన సమయం ఉండాలి.
- తండ్రులు ఏం చేయాలని ఎఫెసి 6:4 చెప్తుంది?
- తల్లిదండ్రులేం చేయాలని సామెతలు 23:13 చెప్తుంది?



- పిల్లలు కూడా ఇతర పిల్లలకు సమర్థవంతంగా బోధించగలరు.



అలెక్స్! నీవు నీ పనిని చక్కగా చేశావు. మోహన్ మరియు షాజీ కూడ తమ పని ముగించడానికి సహాయంచేయి. మీలాంటి పెద్ద పిల్లలు బోధించడంలో నాకు సహాయపడితే, మరింత ఎక్కువగా నేర్చుకొంటారు మరియు మీకన్నా చిన్నవారికి చక్కగా నేర్పించగలుగుతారు. నాయకులుగా ఉండడమెలాగో కూడ నేర్చుకోగలుగుతారు.

- పిల్లలకు బైబిల్ కథలు చెప్పడం, వారితో కలిసి ప్రార్థించడం మరియు వారేం చేశారో చెబుతుండగా వినడం ద్వారా క్రైస్తవ స్నేహితులు మరియు బంధువులు వారమంతా పిల్లలకు శిక్షణనివ్వడంలో తోడ్పడాలి.

"థామస్! నీవెంతో కష్టపడి పనిచేశావు. నీకు ఈ గుర్తింపు అవసరం. పిల్లలకు బోధించడంలో నీవు నాకు సహాయపడిన అంశాలనే ఈ వారమంతా నీవు ఇతర పిల్లలకు బోధించవచ్చు.



- కాపరులు, పౌలు–తిమోతి పిల్లల అధ్యయన పాఠాలను వారికి బోధించే టీచర్లకు కూడా ఇచ్చి ఆరాధన సమయానికి ముందు పెద్దలకు వారేమి ప్రదర్శించదలచుకొన్నారో ఆ అంశాలలో సిద్ధపడడానికి వారికి సమయమివ్వాలి?

**పిల్లలకు బోధించడానికి సూచనలు :**


- సమయానికి ముందుగా చక్కగా **సిద్ధపడండి.**
- **కథలు చెప్పండి** పిల్లలు వాటిని నాటికలుగా ప్రదర్శించడానికి సహాయపడండి.



పిల్లలు ఈ సత్యాన్ని ఎలా నేర్చుకొంటారు? నాకు తెలుసు దానిని వివరించే ఒక కథ వారికి చెప్తాను. అప్పుడు అది వారికి స్పష్టంగా అర్థమవుతుంది. వారు గుండ్రగా కూర్చొని ఒకరినొకరు చూసుకో గలిగినప్పుడు మరింతా బాగా దానిలో పాల్గొనగలుగుతారు. ఆ కథను వారు పెద్దల ముందు నాటికగా ప్రదర్శించవచ్చు కూడ!

- ప్రతి బిడ్డ కొరకు ప్రార్థించండి. దేవుడు పిల్లల యెడల ఎంతో శ్రద్ధ కలిగి ఉన్నాడు. దేవుని వాక్యం వారిని గూర్చి చాలా సార్లు ప్రస్తావించింది.
- ఆరాధనను మంచిగా నడిపించగల నాయకులు మరియు మంచి కాపరులు పిల్లలకు ఆరాధనలో పాలుఇస్తారు. మోషే, యెహోషువా మరియు ఎజ్రాలవలె పిల్లలు కేవలం వినడమే కాక పెద్దలతో కలిసి కొన్ని పనులు చేసేలా వారు ప్రోత్సహిస్తారు. దానికి తగిన కార్యక్రమాలను పౌలు – తిమోతి అధ్యయన పాఠాలు అందిస్తాయి.
- పిల్లలకు సెలవు రోజులంటే ఇష్టం. విశ్వాసులతో ఆటలకు, విందు వినోదాలకు కూడుకోవడం వారికెంతో సంతోషాన్నిస్తుంది. మనం సెలవులెందుకు గడుపుతామో వారు నేర్చుకొంటారు. దేవుడు కూడా సెలవు దినాలను, జ్ఞాపకార్థ పండుగ దినాలను ఏర్పరచాడు. దానివల్ల పిల్లలు ఆయన చేసిన గొప్పకార్యాలను మర్చిపోకుండా ఉంటారు. (యెహోషువా 4:1–7; నిర్గమ 12:24–27).
- పిల్లలు తమకిష్టమైన పనులు చేయడంలో ఎక్కువ సమయం గడవనివ్వండి.

ఏయ్ పిల్లలూ! మీకు చాలా ఉత్సాహం మరియు శక్తి ఉన్నాయి. మీకు రకరకాల పనులు చేయడమంటే ఇష్టం కాబట్టి మిమ్మల్ని ఎక్కువ సేపు నిశ్శబ్దంగా కూర్చోమని అడగను. మీరు ఉత్సాహంతో అదీ ఇదీ చేసినా తిట్టను. మీకెంతో సృజనాత్మకత ఉంది కాబట్టి వివిధ వస్తువులు తయారుచేసే పని మీకిస్తాను. సామ్యేల్ రా! వచ్చి నాకు ఈ పనిలో సహాయపడు!



- పిల్లలకు వివిధ వస్తువులు చేయడమంటే ఇష్టం.
- దేవున్ని ప్రేమించాలని మరియు ఆయనకు భయపడాలనీ పిల్లలకు బోధించండి (ద్వితీ 4:10; 6:4–7; కీర్తన 34:11; 111:10).
- పరిశుద్ధాత్ముడు పిల్లల హృదయాలలో పనిచేసి వారి పాపాల విషయమై వారిలో ఒప్పుదల కలిగించినప్పుడు విశ్వాసం ద్వారా క్రీస్తు ఇచ్చే క్షమాపణను స్వీకరించమని వారిని ప్రోత్సహించండి.
- పిల్లలు, ముఖ్యంగా చిన్నపిల్లలు నటించడం, మళ్ళీమళ్ళీ చెప్పడం, పెద్ద శబ్దాలు చేయడం ఇష్టపడతారు. ఉదాహరణకు ఇస్సాకు కొరకు తేబడిన పెళ్ళి కుమార్తెయైన రిబ్కా ఒంటె మీద ప్రయాణిస్తూ అతని వద్దకు వచ్చిందని మీరు చెప్తున్నారనుకొండి, అప్పుడు పిల్లలూ! రిబ్కా ఒంటె మీద వస్తోంది ఒంటె నడిచేటప్పుడు "క్లాప్" "క్లాప్" "క్లాప్" అనే శబ్దం వస్తుంది అని పెద్దగా అనుకరించి చెప్పండి. అలాగే ఒంటె మీద సవారీ చేసేవారు పైకి, కిందికి, పైకి

కిందికి కదులుతుంటారు కదా, మీరు కూడ మీ తలలు పైకి కిందికి, పైకి కిందికి అనండి అని వారిచేత అలా అనిపించాలి.

- టీచర్లు పిల్లల తల్లిదండ్రులతో మంచి సంబంధం కలిగి ఉండాలి.
- పిల్లలను క్రమశిక్షణలో ఉంచడంలో మృదువుగా వ్యవహరించండి కాని కచ్చితంగా ఉండండి.




- పిల్లలను బాగా చేయలేదని తిట్టడం కన్నా బాగా చేశావు గాని మరింత బాగా చేయగలవని మెచ్చుకోవడం ద్వారానే వారిలో మంచి మార్పు తేగలం.

**2. మీ తోటి పనివారితో కలిసి వారమంతటి కొరకు కార్యక్రమాలు రూపొందించుకోండి.**

- విశ్వాసులైన తల్లిదండ్రులు తమ గృహాలలో పిల్లలతో కలిసి దేవున్ని ఆరాధించడం ఇంకా ప్రారంభించకపోతే వారిని దర్శించి, కుటుంబ ఆరాధన ప్రారంభిచేలా చూడండి.
- టీచర్లుగా పనిచేయగల విశ్వాసులను దర్శించి వారికి ఈ సూచనలనివ్వండి. క్రొత్తగా పిల్లలకు బోధించడం మొదలుపెట్టిన వారిని అనుభవం ఉన్న టీచర్లతో కలిసి పనిచేసేలా చూడండి.

**3. మీతోటి పనివారితో కలిసి ఆరాధన కార్యక్రమాన్ని రూపొందించండి.**

మార్కు 4:1–20లో వివిధ నేలలను గూర్చి యేసుచెప్పిన ఉపమానాన్ని చెప్పండి. దేవుని వాక్యాన్ని దేవుని పద్ధతిలో నేర్చుకోవాలంటే మనం...

1) మన కళ్ళద్వారా లేదా చెవుల ద్వారా దాన్ని స్వీకరించాలి.

2) అది మన హృదయంలో నాటుకొనేలా చూసుకోవాలి.

3) అది ఫలించేలా చూడాలి అని చెప్పండి.

ఈ విధమైన అభ్యాసానికి ఆటంకాలుగా నిలిచే విషయాలను పేర్కొనమని విశ్వాసుల నడగండి.

తల్లిదండ్రులు పిల్లలకు బోధించవల్సిన అవసరం ఏమిటో చెప్పండి. అలా బోధించడానికి పైన ఇవ్వబడిన సూచనలు వారికి ఇవ్వండి.

పిల్లలు తాము తయారుచేసుకొన్న అంశాలు ప్రదర్శించేలా చూడండి.

పెద్ద పిల్లలు లేదా పెద్దవారు తమ జీవితాలలో క్రీస్తు ఏం చేశాడో తెలుపుతూ సాక్ష్యమివ్వాలి. వారు నూతనంగా క్రీస్తును విశ్వసించినవారైతే మంచిది.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి ద్వితీయోపదేశకాండం 6:4–7 చదవండి. యేసు ఆజ్ఞలకు లోబడాలని మనం పిల్లలకు బోధించాలని చెప్పండి. “కలిసి రొట్టెను విరుచుట” అనేది ఆ ఆజ్ఞలలో ఒకటని చెప్పాలి.

ఇద్దరు లేదా ముగ్గురు ఒక గుంపుగా కూడి మాట్లాడుకోండి, చర్చించుకోండి. ఒకరి కొరకు ఒకరు ప్రార్థించండి. పిల్లలకు మరిన్ని కార్యక్రమాలు రూపొందించడానికి ప్రణాళికలు తయారు చేసుకొండి.

అందరూ కలిసి ద్వితీయోపదేశకాండము 6:6–7 కంఠస్థం చేయండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net